విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 11, జనవరి 2023

రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లాలో రైతులకు విరివిగా వ్యవసాయ రుణాలు ఇవ్వాలని జిల్లా

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బ్యాంకర్లను కోరారు. వ్యవసాయంలో పంటల వారీగా పెరుగుతున్న ఖర్చులు, బయట వడ్డీ వ్యాపారుల నుంచి పొందే రుణాల కారణంగా రైతుల మీద పడే రుణభారాన్ని దృష్టిలో ఉంచుకుని రుణాలు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు సైతం సాధారణ రైతుల తరహాలో రుణాలు ఇవ్వాలన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఏడీసీసీ బ్యాంకు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాల రెన్యూవల్ సమయంలో వడ్డీతో సహా మొత్తం సొమ్ము కట్టాలని కోరడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, కేవలం వడ్డీ కట్టించుకుని రుణాలు రెన్యూవల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకర్లు, స్వచ్ఛంద సేవా సంస్థల సలహాలు, సూచనల ఆధారంగా వివిధ పంటలకు 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' అంచనాలు రూపొందించారు. అంచనా వివరాలు రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీకి పంపిస్తామని, జిల్లాల నుంచి అందిన వివరాల ఆధారంగా రాష్ట్ర స్థాయి కమిటీ పంట రుణాల మొత్తాన్ని నిర్దేశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్, ఎల్డీఎం నాగరాజా రెడ్డి, నాబార్డు డీడీఎం అనురాధ, ఏడీసీసీ బ్యాంకు సీఈవో రామ్ ప్రసాద్, బ్యాంకు జీఎం సురేఖ రాణి, మరియు ఇతర బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ సంబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పని రోజులు పెంచాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

కింద పని చేసే కూలీలకు పని రోజులు పెంచాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఉపాధి హామీ ఏపీడీ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏపీడి కార్యా లయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా టి. రంగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు వంద రోజులు పూర్తి అయిన తర్వాత రాయలసీమ జిల్లాల నుండి ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు. ఈ వలసల అరికట్టాలంటే జాబ్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త నిబంధనల పేరుతో గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీలను కలవర పెడుతున్నది.కొత్త నిబంధ నలను తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఉపాధి కూలీల వలసలు ఆపడానికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువ నిధులు ఇవ్వాలి లేని పక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, ఓబులేసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యల నివారణ పై కౌన్సిలింగ్

విశాలాంధ్ర-ఉరవకొండ: పంటలు పండక చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక సమస్యలు, బాధలతో సతమతమవుతూ

ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతుల సంఖ్యను తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవన రేఖ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయంలో రైతుల ఆత్మహత్యల నివారణ పై గుంతకల్లు ఆర్డీవో రవీంద్ర పలువురు రైతులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సమస్యలతో సతమతమవుతూ ఆత్మహత్యాయత్నానికి సిద్ధపడిన ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన ముగ్గురు రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో ముగ్గురు రైతులను ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ముగ్గురు రైతులకు సంబంధించి ఆర్థిక స్థితిగతులను వారు తెలుసుకున్నారు. ఉపాధి కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని, వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎ అడిషనల్ పిడి మరియు ఉరవకొండ తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో అమృతరాజు. వ్యవసాయ శాఖ సిబ్బంది సిపిఎం, వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామంలో

సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సచివాలయంలో గ్రామ అభివృద్ధి సామీక్ష సమావేశం ఏర్పాటు చేసి రెండవ విడత ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే నూతన క్యాలెండర్స్ ను ఆవిష్కరించి వాలంటీర్స్ కు సందేహాలపై నివృత్తి చేసారు. తదనంతరం నూతనంగా ఎంపిక అయిన సచివాలయం కన్వీనర్లకు అభినందనలు తెలియజేసారు.గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి. జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి. వైస్సార్సీపీ నాయకులు రాళ్ళతిమ్మారెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు అనిత బసవరాజు,వైస్సార్సీపీ నాయకులు బండి రామక్రిష్ణ రెడ్డి ఉప సర్పంచ్ బోయ నారాయణ. వైస్సార్సీపీ శ్రేణులు,సచివాలయం సిబ్బంది,వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలపరిధిలోని జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మంగళ వారం

ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి, గొడిశెలపల్లి రాళ్ల తిమ్మారెడ్డి, నల్లబండ్ల వజ్రప్ప, బోయ నాగ, కాంతరావు, జాజరకల్లు వెంకటేష్‌రెడ్డి, దుగ్గప్ప, జాజకరకల్లు, హీర్థేహాళ్ గ్రామ ప్రజలు పాల్గొని సర్పంచ్ చేతుల మీదుగా కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వారికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ పథకాలు అందేలా చూడండి

విశాలాంధ్ర-యాడికి: అర్హులైన పతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు.మండల పరిదిలో లక్షుంపల్లి గ్రామంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటేశు లు,మాజీ జడ్పీటీసీ వెంకటరామి రెడ్డి, వైసీపీ నాయకులు బాలరమేష్ బాబు,బ్రహ్మానంద రెడ్డి, పద్మనాభ రెడ్డి, రాయలచెరువు వైసీపీ సమన్వయ కర్త తలారి నాగేష్,కిరణ్ కుమార్ రెడ్డి,వైసీపీ యూత్ నాయకులు శివ ప్రసాద్, రామ్మోహన్,ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కాలువలోకి దూకిన మహిళ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామానికి చెందిన జ్యోతి(45) అనే మహిళ మంగళవారం తెల్లవారుజామున ఇంద్రావతి గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువలులో కీ దూకింది. ఈమె గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మానసికంగా బాధపడుతోందని రెండు రోజుల క్రితం వెలుగొండ నుంచి పుట్టినిల్లు అయిన ఇంద్రావతి రావడం జరిగిందని, తనకు వచ్చిన వ్యాధి నయం కాదని తెలిసి ఈ సంఘటనకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జ్యోతి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విడపనకల్లు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన విడపనకల్లు మండల పరిధిలోని మాలాపురం గ్రామంలో చోటుచేస్తుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన సి.వెంకటస్వామి(65)అనే వ్యక్తి తన టీవీఎస్ 50 ద్విచక్ర వాహనంపై ఇంటి వద్ద నుండి వస్తున్న సమయంలో జాతీయ ప్రధాన రోడ్డుపైకి రాగానే విడపనకల్లు గ్రామానికి చెందిన మురళి లగేజ్ ఆటో ఢీ కొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మృతుని భార్య అక్కడికి చేరుకొని బోరుణ విలపించింది. మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. విడపనకల్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి తెలిపారు. శ్రీరాములు రామలక్ష్మి దంప తుల కుమారుడైనా వెంకటేష్ తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలసి వృద్ధాశ్రమంలోని వృద్ధులకి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. అన్నదానం నిర్వహించినందుకు వృద్ధాశ్రమంలోని వృద్ధులు వేంకటేష్ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.మిత్రులు ఓ.వెంకటేష్,కే.హరీష్,వి.వెంకటేష్,వి.బాలకొత్త రాయుడు,పీ.బాల వెంకట్, నాజీర్వలి,పి.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని వెల్పమడుగు మంగళవారం గ్రామంలోఎయిడ్స్ నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. దేశాన్ని 2030వ సంవత్సరం కల్లా ఎయిడ్స్ రహిత దేశంగా ప్రణాళికలు రచిస్తే 2030వ సంవత్సరం కంటే ముందుగానే రాష్ట్రాన్ని ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం, మందులతో పాటు అవగాహన అవసరం అని మొబైల్ ఐసిటీసి కౌన్సిలర్ నరేంద్ర కూమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు భారతదేశంలో మొదటిగా అందరినీ భాగస్వామ్యం చేస్తూ ఆంధ్రప్రదేశ్ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ఏడాది థీమ్ సమానత్వానికి ఇది తార్కాణమన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, గ్రామంలో 32 మందికి హెచ్ఐవీ రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్టి రాజగోపాల్, సిడబ్ల్యూ భారతి, ఎమ్మెల్ హెచ్ పి, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విగ్రహం పునఃప్రతిష్టించేంత వరకు పోరాడుతాం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: బడుగు బలహీనవర్గాలు,పేద ప్రజల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, ఆర్డిటి

వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం జిల్లా కలెక్టరేట్ ఎదుట పునఃప్రతిష్టించేంత వరకు ముందుండి పోరాడుతామని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. ఫాదర్ ఫెర్రర్ విగ్రహ పునఃప్రతిష్ఠ పోరాట కమిటి సమావేశం అవే సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు.కమిటి అధ్యక్షుడు కేశవనాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అవే సంస్థ వ్యవస్థాపకుడు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి,మైనారిటీ సెల్ అధ్యక్షుడు సాలార్ బాష, సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాదా గాంధి,ఆర్పీ ఎస్ నాయకుడు నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకుడు ఆదినారాయణ,తెలుగు మహిళలు శివబాల, విశాలాక్షి, దళిత సంఘాల నాయకులు బిసిఆర్ దాస్, నారాయణ స్వామి,బిజెపి మల్లయ్య, సీపీఐ నాయకులు రమణ, అల్లిపిర, మున్నా, సీపీఎం నల్లప్ప, బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల నాయకులు,ఇతర పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు.ఈ సంధర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నగరంలో రోడ్డు వెడల్పు పనుల కోసం తొలగించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వెంటనే పునఃప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.నగరంలో రోడ్ల నిర్మాణం పూర్తి అయినా ఫెర్రర్ విగ్రహం పునఃప్రతిష్టించక పోవడంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయని మండిపడ్డారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జీవిత చరిత్ర భావితరాలకు తెలియ జేయాల్సిన అవసరం నగర పౌరులందరిపైనా వుందన్నారు. కరువు జిల్లాలో ఫెర్రర్ చేసిన సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి ధీటుగా జరిగాయని గుర్తు చేశారు. ఆయన విగ్రహం పునఃప్రతిష్టించాల్సిందే నని లేనిపక్షంలో తమ పోరాటం ఉధృతం చేస్తామని సీపీఐ శ్రీరాములు అధికారపార్టీ నాయకులను హెచ్చరించారు.

విద్యార్థినీలను చైతన్యవంతులు గా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: విద్యార్థినిలకు చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని రాయదుర్గం పట్టణంలోని ఏఐవైఎఫ్

ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కుమార్ నాయక్, కోట్రేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినిలకు మహిళలకు ముగ్గులు పోటీలు మరియు మహిళలలో విద్యార్థినుల యువతులపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలు వాటిపై వ్యాసం చన పోటీలు రాయదుర్గంలో ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా మంచి పద్ధతి చెడు పద్ధతి పై అవగాహన ప్రస్తుతం మన సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు అత్యాచారాల సమాజంలో మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా వారి ఎదుగుదలకి ఎవరు అడ్డం కి కఠిన చట్టాలు ఉన్న బాల బాలికల ఎందుకు అత్యాచారాలు జరుగుతున్నాయి. అంశాలపై కార్యక్రమం నిర్వహిసు న్నట్లు తెలియజేశారు. రెండు సంవత్సరాల క్రిందట సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 81,000 మంది విద్యార్థినిలు మహిళలు చనిపోవడం వీరందరూ కూడా తోటి వారితోన స్నేహితులతో బంధువులు చేతనో అత్తవారింటి వేధింపుల తోనూ మరి ఇవాళ మరణించడం ఆత్మహత్యలు పాల్పడుతున్నారని అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతమందిలో దోషులకి నిజంగా శిక్షలు పడుతున్నాయి. ఎవరి మీద కఠిన ఆంక్షలు అమలు అవుతున్నాయి. ఏదేచ్ఛగా ప్రజల మధ్యలో తిరుగుతున్న మానవ మృగాలకి మనం ఏం సమాధానం చెబుతున్నాం అన్నారు. ఇవాళ స్త్రీకి ఎక్కడ రక్షణ ఉంది. అనేటువంటి ఆలోచనలతో విద్యార్థులకు మహిళలకు పోటీలు ప్రతి విద్యార్థి విద్యార్థినులు కార్యక్రమం పాల్గొని విజయం చేయాలని వారు కోరారు. గెలుపొందిన వారికి ఉన్నతాధికారులచే బహుమతులు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఏఐవైఎఫ్ నాయకులు వివేక్, వన్నూర్ స్వామి, రవి, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి మాఫియా !

విశాలాంధ్ర-గుంతకల్లు: మట్టి మాఫియా రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించారు. అక్రమ మట్టి తవ్వకాలు చేయడమే కాకుండా పట్ట పగలు టిప్పర్లలో మట్టి తరలిస్తున్నారు.తీరా రెవెన్యూ అధికారులు ఆరా తీస్తే పర్మిషన్ ఉన్నట్లు అనుమతి పత్రాలు బుకాయించారు. చూపించమంటే తూచ్ అంటూ చేతులెత్తేశారు.దీనితో గుంతకల్లు దోనిముక్కల సర్వే నంబర్ 13 లో 2 వేలు నుంచి 2400 ల క్యూబిక్ మీటర్ల వరకు మట్టిని తవ్వకాలు జరిపినట్లు సమాచారంతో గుంతకల్లు తాహశీల్దార్ బి.రాము,భూ గనుల శాఖా అదికారులు కలిసి దాడులు చేశారు.ఈ దాడులలో మట్టి టిప్పర్ ను,ఇటాచీని సీజ్ చేసిన ఘటన మంగలవారం జరిగింది. గుంతకల్లు మండల కేంద్రంలో దోనిముక్కల గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల్లో నుంచి మంగలవారం తెల్లవారు జాము నుంచి బారీ ఎత్తున మట్టిని తరలిస్తున్నారు.దోనిముక్కల లో నుంచి తరలిస్తున్న విషయం తెలుసుకున్న గుంతకల్లు తహశీల్దార్ బి.రాము, భూ గనుల శాఖా అదికారులు మట్టికి అనుమతి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.అనుమతి లేకుండా అధికారులను బురిడీ కొట్టించి టిప్పర్ లతో మట్టిని దర్జాగా తరలించే ప్రయత్నం చేశారు..దీంతో జోరుగా మట్టి దందాకు ఉపయోగిస్తున్న వాహనాలు దామోదర్ నాయుడు కు చెందిన ఇటాచి ఓబులేసు కు చెందిన టిప్పర్ను సీట్ చేశారు.గుంతకల్లు మండలం దోనిము క్కల శివారులో గత కొంత కాలంగా మట్టి దందా జోరుగా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ప్రధానంగా దోనిముక్కల శివారులో చాలా కాలంగా అక్కడ ఇష్టారిత తవ్వకాలు చేపట్టినట్లు సమాచారంతో ఈ దాడులు చేపట్టడం జరిగిందని తాహశీల్దర్ బి.రాము తెలిపారు.ఈ దాడులలో భూ గనుల శాఖ ఇన్స్పెక్టర్ డి.రామాంజనేయులు రెడ్డి,గ్రామ రెవెన్యూ అధికారి సుధాకర్, గ్రామ సర్వేయర్ నందిని పాల్గొన్నారు.

అన్ని సబ్ డివిజన్లల్లో 30 యాక్టు అమలు చేయండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అనంతపురం రేంజ్ పరి ధిలో ఎక్కడా కూడా జల్లికట్టు, కోడి పందేలు, జూద క్రీడలు జరుగకుండా

నిఘా వేసి పటిష్ట చర్యలు తీసుకోవాలని డి.ఐ.జి ఎం.రవిప్రకాష్ ఆదేశాలు జారీ చేశారు. కోడి పందేలు,జల్లికట్టు, జూద క్రీడలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా వీటి జోలికెళ్లినా, ఆడినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. డి.ఐ.జి మంగళవారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.సాంప్రదాయ క్రీడలు నిర్వహిం చుకుని భోగి, సంక్రాంతి,కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని రేంజ్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని సి.ఐ లు, ఎస్సైలు గ్రామ పెద్దలుతో సమావేశాలు నిర్వహించి నిషేధిత జూదాలు, క్రీడలు జరుగకుండా ఉండేలా సమాయత్తం చేయాలన్నారు. సంబంధిత డిఎస్పీలు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ పక్కాగాకొనసాగించాలన్నారు. జల్లికట్టు, కోడి పందేల నిర్వహణ వేదికలకు ఎవరైనా తోటలు, స్థలాలు ఇస్తే వారిపై కూడా కేసులునమోదుచేయాలన్నార. రేంజ్ పరిధిలోని అన్ని సబ్ డివిజన్ల పరిధుల్లో 30పోలీస్‌యాక్టు అమలులో ఉంటుందన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. కోడి పందేలు, జల్లికట్టు ఆటలు నిర్వహిస్తే ప్రివెన ్షన్ ఆఫ్‌క్రూయల్టీట అని యాక్టు అని ఎ.పి . గేమి యాక్టుల కింద కేసులు నమోదు చేయాలన్నారు. అనంతపురం రేంజ్ పరిధిలో ఏ ప్రాంతంలోనైనా జల్లికట్టు, కోడిపందేలు, జూద క్రీడలు జరుగుతున్నా... జరిగే వీలున్నా వెంటనే దయల్- 100 కు ఫోన్ చేయాలని డి.ఐ.జి గారు విజ్ఞప్తి చేశారు. సత్వరమే చర్యలు తీసుకుంటామని... సమాచారం చేరవేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

ఉపాధి కూలీల నోట్లో మట్టి

విశాలాంధ్ర-రాప్తాడు: నూతన నిబంధనల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతోందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు సాకే నాగరాజు విమర్శిం చారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న వారికి అదనంగా పని కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం టీటీడీసీలో ఉన్న బీకేయస్ క్లస్టర్ ఏపీడీ కార్యాలయ ప్రతినిధికి మంగళవారం వినతిప త్రం అందజేశారు. వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు వంద రోజులు పని దినాలు పూర్తయి పనులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ప్రధానంగా రాయలసీమ జిల్లాల నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళు తున్నారన్నారు. ప్రస్తుతం ఏపీ అత్యంత వెనుకబడిన రాష్ట్రంగా ఉందని, ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీకి రూ.2.40 లక్షలు కేటాయించి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించడానికి రూపొందించిన ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వం నుండి అధిక నిధులు రావటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసి గ్రామీణ కూలీలను ఆదుకోవాలన్నారు. రాయలసీమ నుండి వ్యవసాయ కూలీలు పేదలు రైతులు అందరూ కూడా ఇక్కడ నుండి ఎక్కువ శాతం వలసలు వెళుతున్నారనే ఉద్దేశ్యంతో వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి తీసుకువచ్చిన చట్టమే గ్రామీణ ఉపాధి హామీ చట్టమన్నారు. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపించి సకాలంలో గ్రామీణ కూలీలకు పనులు కల్పించి వలసలను నివారించాలన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒకరకంగా ఇతర రాష్ట్రాలకు మరోలా పని దినాలు, నిధులు ఇవ్వడం దారుణమని విమర్శిం చారు. అన్ని రాష్ట్రాలకు ఒకే రకంగా నిధులు, పని దినాలు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం ఏపీపై పక్షపాతం లేకుండా వ్యవహరించాలని కోరుతున్నా మన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలతో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కలవర పెడుతుందన్నారు.ఉపాధిలో పనిచేయకుండా చేసేలా ఉన్న కొత్త నిబంధనలు తక్షణమే ఉపసంహరించాలన్నారు.పని ప్రదేశాలలో మస్టర్ లేకుండా జాతీయ మొబైల్ మానిటరింగ్ సిస్టం అమలు చేయడం వ్యతిరేకిసు న్నామన్నారు. యధావిధిగా మస్టర్లే వేసి, జాతీయ గ్రామీణ హామీ చట్టంలో పనిచేసే ఉపాధి కూలీలకు వేసవి కాలపు సమ్మర్ అలవెన్సులు పునరుద్ధరిం చాలన్నారు.ప్రతి జాబ్ కార్డులో ఉన్న ప్రతి కూలికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలి రూ.600 ఇవ్వాలన్నారు. కూలీలు పనిచేసే ప్రాంతంలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.10లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు.తక్షణమే గడ్డపారలు, మెడికల్ కిట్లు, ఎండ వేడిమికి తట్టుకోవడానికి బట్టలు, ఆయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఏపీ డీబీ కేస్ క్లస్టర్ అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్ర పోతన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మౌలాలి, శ్రీనివాసులు, బాషా,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బొమ్మనహల్: గ్రామ సచివాలయంలో ఉద్యోగులంతా తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎల్‌డిఓ శంకర్ మంగళవారం బొమ్మనహల్ మండల పరిషత్ కార్యాలయంలో 15 గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సచివాలయంలో అందించే సేవలపై వారికి అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని, హాజరు పట్టికలో మీ సంతకాలు ఉండాలని, సచివాలయ విధులు అధికారులు సమయ వేళలు పాటించాలని వారికి సూచించారు. సచివాలయంలో సేవలు పెంచి ప్రజల సమస్యల పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సర్వేలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు విధులు లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షకీలా బేగం, పంచాయతీ కార్యదర్శులు లోకేష్, శివన్న, వన్నూరు స్వామి, మహమ్మద్ భాష, రవి, కుల్లయినాయుడు, బాబా ఫక్రుద్దీన్ సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

ఐఎస్‌టి ఈ చైర్మెన్ నియామకం

విశాలాంధ్ర -జె ఎన్‌టీయు ఏ: ఐ ఎస్ టి ఈ చైర్మన్గా జవహర్లాల్ నెహ్రూ

సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జింకా రంగ జనార్ధనని నియమిస్తూ ఐఎస్ టిఈ డాక్టర్ ప్రతాప్ సిన్హాకె. దేశాయి, ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మెన్ ఆచార్య జింకా రంగ జనార్ధన మాట్లాడుతూ ప్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్ ను, స్టూడెంట్ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్ నిర్ణీత సమయంలో, టెక్నికల్ ఎడ్యుకేషన్ లో ప్రతిభావంతులైన అధ్యాపకులు భోజనం విధానం, ఉపాధి కల్పనకు తగ్గట్టుగా విద్యార్థులను సన్నద్ధత చేసేందుకు కృషి చేస్తానన్నారు.నియామకం పట్ల ప్రస్తుత సెక్రటరీ ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి , ఆచార్య ఇ. కేశవా రెడ్డి , ఆచార్య వి. సుమలత, ఆచార్య యస్. వసుంధర, ఆచార్య శోభా బిందు, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ ఆచార్య పి.సుజాత, పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజు , ఆచార్య యస్. వి. సత్యనారాయణ, పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ పాలన

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధిక ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ విమర్శించారు. మంగళవారం 6 వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ వాల్మీకి కేశప్ప ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్ అనిల్ గౌడ్ వార్డు ఇన్చార్జ్ సురేంద్ర, మాజీ కౌన్సిలర్ సుశీలమ్మ,మాజీ ఎంపీపీ అడ్వకేట్ ప్రతాప్ నాయుడు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్. కృష్ణారెడ్డి, టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు వాల్మీకి రాము,టిడిపి నాయకులు కసాపురం రంజాన్,బందా నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

శిశు మరణాల పై సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ భవనం లో మాతా - శిశు మరణాల మీద మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(ఎఫ్. ఏ. సి.) డా.యుగంధర్ ఆధ్వర్యంలో జిల్లా లో జరిగిన రెండు మాతృ మరణాలు, ఆరు శిశు మరణాల మీద సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సంభందిత వైద్యాధికారులు తయారు చేసిన నివేదిక లను పరిశీలించి మరణాల కు గల కారణాలను విశ్లేషించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ల నమోదు ను మూడు నెలల లోపే చేపట్టాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో గర్భవతులలో సాధారణంగా కనిపించే రక్త హీనత, అధిక రక్త పోటు సమస్య ల ను త్వరగా గుర్తించి తగుసూచనలు సంభందిత వైద్యాధికారులు ఎప్పటి కప్పుడు అందించడం ద్వారా మాతృ, శిశు మరణాలను అరికట్టవచ్చు అన్నారు. గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి తగు సూచనలు సంభందిత వైద్యాధికారులు తెలపాలన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సూచనల ప్రకారం సురక్షిత మాతృత్వం, నవజాత శిశువు సంరక్షణ మన అందరి బాధ్యత అని ఏ స్త్రీ జన్మనిస్తూ మరణించ కూడదు అని ఏ శిశువూ మరణించడాని కే జన్మించ కూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. సుజాత, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, డి వి హెచ్ ఎన్ ఓ లు ఈరమ్మ, ఇందిరలు పాల్గొన్నారు.

సబ్సిడీతో డ్రిప్ స్ప్రింకర్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కావాల్సిన డ్రిప్ లు,స్పింగర్లు 90 శాతం సబ్సిడీతో రైతులకు మంగళవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బిందు,తుంపర్లు, సేద్యం కార్యక్రమంలో భాగంగా నమోదు చేసుకున్న రైతులకు మండలంలోని నెలగొండ ,పులిగుంటపల్లి గ్రామాల్లో వైయస్సార్ సిపి యువ నాయకుడు మంజునాథ్ రెడ్డి చేతుల మీదుగా డ్రిప్పులు,స్పింగర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిందు, తుంపర్లు, సేద్యం కార్యక్రమంలో రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు అండ్ స్పింగర్లు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతులు అవసరమన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెలగొండ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ,జయరామిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 11, జనవరి 2023

స్మశానం, దేవాలయ భూమిని కబ్జా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని పూలకుంట పంచాయతీ మరువపల్లి గ్రామానికి చెందిన దేవాలయాల భూమిని, స్మశానం స్మశానానికి దారి కబ్జా చేసిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని మంగళవారం సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, స్మశాన భూమి, దేవుని భూమి, వంక పోరంబోకు భూమిని కబ్జా చేసిన వ్యక్తి పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని, గ్రామస్తులకి స్మశానం, దేవుని భూమి, స్మశానానికి దారి ఇవ్వాలని మరవపల్లి గ్రామం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి లేపాక్షి శివప్ప, సిపిఐ నాయకులు గోవిందరెడ్డి, చలపతి, ఫక్రుద్దీన్ తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సారొస్తారని, 'షో', చేశారు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని చాగలేరు పంచాయతీలో చౌడమ్మ జాతార సందర్భంగా ఓ వైసిపి నాయకుడి ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ ఇక్బాల్ మంగళవారం మధ్యహ్నం కోడూరు మీదుగా వస్తాడన్న విశయం తెలుసుకున్న కోడూరు సర్పంచ్ కుషావతీ నది బ్రిడ్జ్ పై తాత్కాలికంగా మరమత్తులు చేపట్టాడు. ఎక్కడైన బ్రిడ్జ్ పై మరమత్తులకు గురైతే సిమెంట్ కంకరతో మరమత్తులు చేపడుతారు. కాని ఈ సర్పంచ్ కుషావతి నది బ్రిడ్జ్ పై మట్టితో మరమత్తులు చేపట్టడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బ్రిడ్జ్ పై మట్టి వేస్తే ఉంటుందా? ఉండదా! ఆలోచించకుండా ప్రతి సారి మట్టి తోలడం బిల్లు పెట్టుకోవడం పరిపాటిగా మారిందని కోడూరు గ్రామ పంచాయతీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

గుప్త నిధుల తవ్వకాల ముఠా అరెస్ట్

ఒక కారు , రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని చెక్క వారి పల్లి గ్రామం సమీపంలో కోదండ రాముడి గుడిలో గుప్త నిధులు తవ్వుతుండగా గ్రామస్తులకు శబ్దాలు వినపడడంతో అక్కడ వెళ్లి చూడగా గుప్తనిధులు వేటగాళ్లని అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని గుప్త నిధులు వేటగాళ్లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్సై రాంభూపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎనిమిది మంది గుప్త నిధులు వేటగాలను అరెస్ట్ చేసి ఎస్సై తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో దేవన్న గారి సుధాకర్ కంచరవాండ్లపల్లి, చెరువుల ప్రేమ కుమార్బిల్లూరు, ఎర్రగుంట్ల సోమిరెడ్డి గీతల వారి పల్లి, వేమ నారాయణ చెక్కవారిపల్లి, షేక్ సర్దార్ కదిరిటౌన్, షేక్ అహ్మద్ భాషా దొన్నికోట వారి పల్లి, షేక్ బావా ఫక్రుద్దీన్ ప్రొద్దుటూరు టౌన్, షేక్ ఆరిఫ్ హుస్సేన్ వెలుగోడు గ్రామానికి చెందిన వారిని ఆరెస్ట్ చేసినట్లు ఎస్సై రాంభూపాల్ యాదవ్ తెలిపారు. పారిపోయిన ముద్దాయిలు రాజేష్ కంచరవాళ్ళపల్లి, బాలకృష్ణ చెక్క వారి పల్లి గ్రామము తొందరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు. గుప్తనిది వేటగాళ్లు కోదండ రాముడు స్వామి గుడి గోపురంపై కలిసం పెట్టి గుప్తనిధుల కోసం ప్రయత్నించారని ఆయన తెలిపారు. వీరి వద్దనుండి ఒక కారు, ద్విచక్ర వాహనాలు రెండు, బ్యాటరీ ఒకటి, 100 మీటర్లు కరెంట్ వైరు, ఒక కారు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని అప్పలవాండపల్లి గ్రామానికి చెందిన చెన్నప్ప నాయక్ మూడవ కుమార్తె పూజ బాయ్(17) అదృశ్యమైనదని ఎస్సై లింగన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం తమ అక్క ఇంటికి బాగేపల్లికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిందని, అయితే అక్కడికి వెళ్లకపోవడంతో బాగేపల్లి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో వెతికినా కూడా దొరకక పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కౌన్సిల్ సమావేశానికి హాజరుకండి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణములోని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ ప్రత్యేక బడ్జెట్ సమావేశమును కౌన్సిల్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పురపాలక సంఘపు 2022-23 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలతో పాటు, 2023-24 సంవత్సరమునకు తయారు చేయబడిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఆమోదం పొందవలసి ఉందని తెలిపారు.

ఆదర్శప్రాయుడు వివేక నంద

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడని యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వివేకానంద జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని జీవీఈ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బాలికలకు యోగా కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించారు. తదుపరి విజేతలకు మెమొంటోలను అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, యోగా అసోసియేషన్ ఆర్గనైజర్ నరసింహులు, రామన్న, ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో గల రూపా రాజా బీసీ ఎంఆర్ పాఠశాలలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని మంగళవారం విద్యార్థుల నడుమ సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థులు హరిదాసు, పల్లెపడుచు, గంగిరెద్దుల వాళ్ళ వేషధారణ అందరిని ఆకట్టుకుంది. తదుపరి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ , డైరెక్టర్లు రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజా రెడ్డి, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యానికి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు

విశాలాంధ్ర-చిలమత్తూరు: పంచాయతీ పరిధిలోని చేనేపల్లి గ్రామంలో మంగళవారం బియ్యం సరఫరా చేస్తున్నా వాహన దారుడు ఉచిత బియ్యాలకు డబ్బులు వసూలు చేస్తున్న సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు పలువురు గ్రామంలో విచారించగా వాస్తవాలు బయటపడ్డాయి. దీంతో గ్రామస్తులు రహదారిపై బైఠాయించి వెంటనే తహసిల్దార్ రావాలని నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ దుర్గేష్ చేనేపల్లి గ్రామం చేరుకొని అక్రమాలకు పాల్పడిన రేషన్ వాహనదారుడు పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

11 నంచి షటిల్ టోర్నీ

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని ఎమ్మార్పీ భవన్ ఆవరణములో 11 నుంచి 15 వరకు షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న దృష్ట్యా క్రికెట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు వద్దే బాలాజీ తనవంతుగా విజేతలకు పదివేల రూపాయలను కృష్ణ ప్రసాద్కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ టోర్నీ ఫైనల్ లో విజేతలుగా నిలిచిన వారికి క్రికెట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు వద్దే బాలాజీ, రవిచంద్ర సిల్క్ హౌస్ యజమాని నిమ్మచెంద్ర,శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్బాషా, సీతారామయ్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్యలు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు.

వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో అసహనం

విశాలాంధ్ర-రొళ్ల: వైసీపి ప్రభుత్వం పై ప్రజల్లో అసహనం ఏర్పడిందని తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జికె. ఈరన్న తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నసేపల్లి, గొల్లహట్టి, జీ.బీ హళ్లి తదితర గ్రామాల్లో చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన వివరించారు. అభివృద్ధి చేతకాని సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. మాజీ జెడ్పిటిసి సన్న తిమ్మప్ప, మాజీ ఎంపీపీ కృష్ణప్ప, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ సిద్ధగంగప్ప, తాలూకా తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు భరత్, తాలూకా కోఆర్డినేటర్ రామకృష్ణ, తెదేపా మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, రాష్ట్ర కుంచిటిగా డైరెక్టర్ కృష్ణప్ప, నాయకులు రమేష్, నాగేంద్ర, దాసప్ప, వెంకటేష్, లక్ష్మీపతి, కిరణ్, పంచాయతీ అధ్యక్షులు రాజ్ కుమార్, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభకు తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: బెంగళూరు నగరంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 11న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగు జాతీయ మహాసభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు భూదప్ప, గజ్జల రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణములో పలుచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ముదిగుబ్బ మండలం నాయకులు కోటప్ప, తాడిమర్రి నాయకులు రామాంజనేయులు తో పాటు తిరుమలేష్, నారాయణ, నల్లప్ప, సుధాకర్, ప్రసన్న, శ్రీనివాసులు, వెంకటేష్, నరసింహులు, లక్ష్మీనారాయణ, ఆటో సత్తి తదితరులు పాల్గొన్నారు.

సమర యాత్రను విజయవంతం చేద్దాం

ప్రత్యేక హెూదా సాధించేంత వరకు పోరాటం ఆగదు

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రత్యేక హెూదా సాధన సమితి కన్వీనర్ వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: ప్రత్యేక హెూదా సాధించుకునేవరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని ప్రత్యేక హెూదా,సాధన సమితి జిల్లా కన్వీనర్ వేమయ్య యాదవ్,ప్రొఫెసర్ సదాశివారెడ్డిలు పేర్కొన్నారు.సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని స్థానిక ఎన్జీవో హెూం కార్యాలయంలో మంగళవారం నాడు విద్యార్థి ,యువజన సంఘాలు ప్రత్యేక హెూదా సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రత్యేక హెూదా సాధన సమితి జిల్లా కన్వీనర్ యం.వేమయ్య, ఎస్కేయూ ప్రొఫెసర్ సదాశివరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.శివారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మోడీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని 2014లో తిరుపతిలో వెంకన్న సాక్షిగా చెప్పారని ఇప్పటి వరకు బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కల్లి బొల్లి మాటలతో కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెనుకబడిన రాయలసీమ,ఉత్తరాంధ్రలోని ఏడు జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తూ కొత్త రాజధాని అభివృద్ధి కోసం నిధులు, పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఏపికి పది సంవత్సారాలు ప్రత్యేక హెూదా ఇస్తామని రాజకీయ లబ్ది కోసం

అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వాటి ఊసే ఎత్తడం లేదని, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయ సంఘాలు ధర్నాకు పిలుపు నిస్తే విజయవాడకి లక్ష మంది ఏకమై ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తుంటే వారిపై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మరో మారు బ్రిటీష్ పాలన సాగుతుందని విభజన చట్టంలోని హామీల కోసం సమర శంఖారావాన్ని ఈ నెల 20 తేదీ నుండి ఫిబ్రవరి 5 వరకు హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయడానికి ప్రజా సంఘాలు వామపక్ష పార్టీ నాయకులు, విద్యార్థి, యువజన సంఘాలు ఏకమై ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగార్జున , తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు బాబ్జాన్, ఎన్ ఎస్ యు ఐజిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజా, కుళ్లాయప్ప, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు సల్మాన్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మధు నాయక్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఇసాక్, కదిరప్ప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, జగన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్, టిడిపి పట్టణ కార్యదర్శి ఇర్ఫాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ పవన్, అరుణ్, మహేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబ్జాన్ ,సిపిఐ నాయకులు ఇమ్రాన్,ముబారక్ ,తదితరులు పాల్గొన్నారు.

టీడపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని బండ్లపల్లి, బైగారిపల్లి, వైఎస్సార్ కాలనీ, పల్లవాళ్లపల్లి గ్రామాలలో టీడీపీ నాయకులు ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైయస్సార్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పల్లెలలో ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నయో లేదో ఆరా తీశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి తోనే సాధ్యమని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రం లో అభివృద్ధి సూన్యమైందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పేరుతో ఒక చేతితో ఇస్తూ మరొక చేతితో లాక్కుంటున్నారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి పై కక్ష సాధింపు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో విద్యుత్తు, రవాణా, నిత్యం సరుకులు ధరలు పెరిగి సామాన్య ప్రజలు తినలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండారు మనోహర్ నాయుడు, డేరంగుల గంగరాజు, నారాయణరెడ్డి, జయచంద్ర, ఓబుల్ రెడ్డి, కొండయ్య, శ్యాంసుందర్ రెడ్డి, విశ్వనాథ్ , నారాయణ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దళిత మంత్రులు రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర ప్రభుత్వం 7వేల కోట్ల రూపాయల యస్.సి సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్ళింపు ను బిజెపి పార్టీ తప్పు పట్టుతుందని, ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. అందుకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ కాబినెట్ లోని యస్. సి, యస్. టి మంత్రులు, యం.ఎల్ ఎ.లు యస్. సి కార్పొరేషన్ చైర్మన్ లు తక్షణమే రాజీనామా చేసి దళితుల కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లో దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించలేక తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉప ముఖ్యమంత్రి, మంత్రి పదవుల్లో వున్నారు. వ్యవస్థ కోసం రిజర్వేషన్స్ కాని వ్యక్తులకోసం కాదు. యస్. సి కార్పొరేషన్ ను విభజించి చైర్మన్ లను ఉత్సవ విగ్రహాలు గా మార్చారని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు మేళవాయి నాగరాజు. ఎస్.సి.మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ. ఉపాధ్యక్షుడు. బాణుడస్.సీనియర్ నాయకులు మేళవాయి నారాయనప్ప.తదితరులు పాల్గొన్నారు.

175 సీట్లు సాధించడమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-గోరంట్ల: మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న నాలుగో వార్డ్ లో గల పులేరు రోడ్డు, కదిరి రోడ్డు, వాటర్ ప్లాంట్ ఏరియా, తదితర ప్రాంతాలలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుగొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ హాజరయ్యారు. వారితోపాటు మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీలు నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మి సత్యనారాయణ, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజా నాగే నాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ మేదర శంకర స్థానిక వార్డు మెంబర్లు సుభాన్ సాబ్, మాజీద్ అన్సర్ హాజరయ్యారు, ఎమ్మెల్యే శంకర్ నారాయణ కి స్థానిక వైసిపి నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. మండల తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ, గుప్త సర్పంచులు అశ్వత్ రెడ్డి, ఆంజనేయులు, గంగప్ప, శ్రీరాములు, ప్రభాకర్ రావు, ముసల్ రెడ్డి, నర్సిరెడ్డి, వాసు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, గోరంట్ల గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు చిట్టా శాంత, తులసి కుమార్, రంగారెడ్డి, అతావుల్లా, హిధాయతుల్లా, రామకృష్ణ, మిక్సర్ కృష్ణారెడ్డి, నబి రసూల్, సాదిక్, మండల అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు అందించడమే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసిపి మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు తెలిపారు. మేజర్ గ్రామపంచాయతీ ఆవరణములో మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి రూపొందించిన నూతన సంవత్సర నవరత్నాల క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, నాగభూ షణ్, శ్యాంసుందర్ రెడ్డి, మటన్ శంకర్, షాజహాన్ ,రఫీ, గిరిబాబు, సుబ్బారావు, రామచంద్ర, వెంకట్రాముడు, ఎల్లప్ప, మధు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు

విశాలాంధ్ర-బుక్కపట్నం: సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు, పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరసింహుడు తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలైన , కోడి పందాలు , పేకాట వంటివి నిషేధమని ఎవరైనా పోలీసులు నిబంధనలు అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అనిమల్ యాక్ట్ , ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

సైకో పాలన పోవాలి .. సైకిల్ పాలన రావాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్రంలో సైకో పాలన తొలగిపోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మారాల గ్రామపంచాయతీలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని సైకో పాలనతో ప్రజలు విసిగి, వేసారి పోయారని విమర్శించారు. మండల కన్వీనర్ మల్లీ రెడ్డి , జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , నాయకులు అప్ప స్వామి , బొట్టు కిష్టప్ప , పల్లపు రవీంద్ర, సోమశేఖర్ రెడ్డి , సయ్యద్ భాష, సతీష్ రాయల్ , రవి , సుధీర్ , రామంజి , పాల్గొన్నారు.

పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: అనారోగ్యానికి గురైన వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా తెలిపిన వివరాల మేరకు ధర్మవరం మండలం కనుముక్కల గ్రామ నివాసి ఆదినారాయణ రెడ్డి (65) తండ్రి సుబ్బిరెడ్డి అను అతను కుటుంబంతోపాటు సుమారు 8 సంవత్సరాల క్రితం నుండి గోరంట్ల గ్రామం వినాయక నగర్ ఏరియా నందు నివాసముంటున్నారు. ఇతనికి ఆస్మ, సుగర్, చర్మ వ్యాధులతో బాధపడుతూ చికిత్స చేయించు కుంటు ఉండి నొప్పులు తట్టుకోలేక అధికంగా మద్యం సేవించే అలవాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆదినారాయణ రెడ్డి ఆ బాధను భరించలేక సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు పడుకున్నాక ఆదినారాయణ రెడ్డి ఇంటి బయట మంచం మీద పడుకొగ సుమారు 10.00 గంటల నుండి 1 గంట మధ్య తనతో పాటు తెచ్చుకున్న పురుగుల మందు త్రాగి ఉండగా భార్య రామచంద్ర రాత్రి 1 గంటలకు మూత్ర విసర్జనకు బయటికి వచ్చి చూడగా భర్త మంచం మీద నుండి క్రిందికి పడి ఉండి అపస్మారక స్థితిలో ఉండగా అతనిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ సుమారు 8 గంటల 40 నిమిషాలకు అనంతపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిపారు, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆల్ ఇండియా పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పట్టణంలోని కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన దీపక్ కుమార్, కే.వినయ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఎంపికైన ఈ విద్యార్థులు కేరళలోని మంగళూరు యూనివర్సిటీలో ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఆల్ ఇండియా పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందన్నారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: మండలం పరిధిలోని గుట్టురు ప్రాథమిక కేంద్రం కు విచ్చేసే గర్భిణీ స్త్రీలకు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ట్రస్ట్ చైర్మన్ టీడీపీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆద్వర్యంలో మంగళవారం నుంచి పౌష్టికాహారం మరియు భోజన వసతి ప్రతి నెల ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. మహిళలకు మంచి పౌష్టికాహారం అందించుటకు తమ వంతు కృషి చేస్తామని ఆమె తెలిపారు. మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, త్రివేంద్ర నాయుడు, గోపాల్ సుబ్రహ్మణ్యం, వాసుదేవ రెడ్డి వీరచిన్న, ,మంజు, సిద్దు రాజేష్ వైద్యాధికారి నాగరాజు నాయక్, పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగి మృతి పలువురు సంతాపం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని ఇంజనీర్ జగదీశ్ తండ్రి విశ్రాంత ఉద్యోగి నారాయణప్ప(70)అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు బి.కె పార్థసారథి టీడీపీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ వెంకటేశ్వర రావు, మాధవ నాయుడు, కుంటిమద్ది, రంగయ్య, సూర్యనారాయణ, అంజినేయుల, చల్లాపల్లి రామకృష్ణ, మాజీ సర్పంచ్ ప్రసాద్, త్రివేంద్రనాయుడు, గోపాల్, మణికంఠ, మంజు , నివాళులర్పించారు.

మరొకసారి అధికారం ఇవ్వండి

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్రంలో ప్రస్తుత అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరొకసారి ప్రజలు అధికారం కట్టబెట్టాలని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్. తిప్పేస్వామి కోరారు. మంగళవారం బి.జీ హళ్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరంగా వారికి తెలియజేస్తూ ప్రభుత్వాన్ని ఆదరించాలని వారు కోరారు. (కుంచిటిగా వక్కలిగా, కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్. నళిని, తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎంపీడీవో రామారావు, ఏపీవో నాగరాజు, ఎస్సై వెంకటరమణ, వీఆర్వో సూర్యప్రకాష్, సింగల్ విండో అధ్యక్షులు మోతీ రామ్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, సచివాలయం కన్వీనర్ ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ మాంతేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఆనంద్, సర్పంచులు సదాశివప్ప, నరసింహప్ప, వైస్ సర్పంచ్ రవికుమార్, నాగేంద్ర, రవికుమార్, శ్రీరామప్ప, ఎర్రగుంటప్ప, ఎంజారప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: విశాలాంధ్ర కోర్టు క్యాలెండర్ ను మంగళవారం ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై హేమంత్ కుమార్ మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక 70 సంవత్సరాల నుండి ప్రజల మన్నన పొందుతూ ఉండటం గొప్ప విషయమని, నిజాలను నిర్భయంగా రాస్తూ అవినీతిని వెలికితీస్తూ ప్రజల పక్షాన నియమిస్తుండడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఎస్సై హేమంత్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ విశాలాంధ్ర రిపోర్టర్ జయనందన్ రెడ్డి, ముదిగుబ్బ మండల సిపిఐ కార్యదర్శి లక్ష్మీనారాయణ, టౌన్ కార్యదర్శి తిప్పయ్య, బండల వెంకటేశులు పాల్గొన్నారు.